విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తా: కొల్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: రానున్న ఐదేళ్లలో మచిలీపట్నాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని మాజీ మంత్రి, టిడిపి పోలిట్బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మచిలీపట్నం 31వ డివిజన్ శార దానగర్లో ఇంటింటికి తెలుగుదేశం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర రూపురేఖలు మార్చాలంటే తెలుగుదేశం జనసేన ఎన్డీఏ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావాలని కోరారు. గత టీడీపీ పాలనలో 1800 కోట్ల రూపాయలతో మచిలీపట్నాన్ని అభివృద్ధి చేసుకోగలిగామన్నారు. 31వ డివిజన్ తెదేపా జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొనసాగుతున్న కొడాలి నాని ప్రచారం

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారం 4వ రోజుకు చేరుకుంది. శనివారం 8,9వ వార్డులో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, దుక్కిపాటి శశిభూషణ్,. ఎం.వి నారాయణరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణ దైవ సేవకుల అధ్వర్యంలో శనివారం స్థానిక లింగవరంరోడ్ లోని రివైవల్ పెంతుకోస్తు ప్రార్ధన మందిరం వద్ద నుండి పామర్రురోడ్డులోని ఆర్సియం చర్చి-2 వరకు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శ్యాంబాబు నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో బిషప్. అప్పికట్ల జాషువా, రెవ.డాక్టర్. సజ్జా బర్నబాస్, డాక్టర్. జి.అబ్రహంశేఖర్, సాల్వేషన్ ఆర్మీ డీసరీ చైర్మన్, ఎబినేజర్, ఆర్.సి.యం ఫాదర్స్, గుజ్జుల మైఖేల్, ఫాదర్. లూయిస్ రాజు, ఉపదేశి ఆంటోని, పాస్టర్ చంటి, క్రైస్తవ దళిత నాయకులు వెంపటి సైమన్, జయరాజు పలువురు మాట్లాడుతూ క్రీస్తు మృత్యువును గెలిచి, సమాధిని ఓడించి తిరిగి లేచిన ఏకైక దేవుడని, ఈ క్రీస్తు కొరకు పరుగు, ప్రభువు వచ్చు వరకు నమ్మకంగా, కొనసాగించాలని ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

పట్టణంలో పోలీసు తనిఖీలు

విశాలాంధ్ర - గుడివాడ : టూ టౌన్ పరిధిలో పోలీసులు శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. త్వరలో రానున్న ఎన్నికల నేపథ్యంలో ఆకస్మిక తనిఖీలు పోలీస్ శాఖ చేపట్టారు. అనధికార వస్తువులు, నగదు పట్టుబడితే వాటికి సరైన ఆధారాలు చూపించాలని లేనియెడల వారిపై కేసు నమోదు చేస్తామని టూ టౌన్ సిఐ ఎం.నాగదుర్గారావు తెలిపారు.

కొనసాగుతున్న అన్నసంతర్పణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసైనికుల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ 38వ వారం కొనసాగింది. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు గరికిపాటి రామ్, వివేక్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం అవనిగడ్డ, కోడూరు రోడ్డులో గల పెట్రోల్ బంక్ వద్ద అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 38వ శనివారం అప్పికట్ల రామారావు పేరు మీద వారి కుమారుడు అప్పారావు ఆర్థిక సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో 200 మందికి పైగా నిరుపేదలకు అన్నసంతర్పణ నిర్వహించారు. మాదివాడ కుటుంబరావు, పలువురు జనసైనికులు పాల్గొని సేవలందించారు.

నిర్విరామంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-పెదపారుపూడి: దేశవ్యాప్తంగా త్వరలో జరగబోతున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలోని పెదపారుపూడి ఈదుల మద్దాల గ్రామాల మధ్యలో నిర్విరామంగా స్థానిక ఎస్సై జి.రాజు ఆధ్వర్యంలో వాహనాలను స్థానిక పోలీసులు శనివారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా సహించం: ఆర్డీఓ

విశాలాంధ్ర-చల్లపల్లి: ఇసుక, బుసక అక్రమంగా రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు చేపడతామని బందరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి వాణి పేర్కొన్నారు. ఆమె శనివారం చల్లపల్లి మండలం నిమ్మగడ్డ రేవును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎడ్లబండిలతో రేవు నుండి ఇసుక మరియు బుసకను తరలించడం సైతం శిక్షార్హమేనన్నారు. కలెక్టర్, డిఆర్వో ఆదేశానుసారం ఇసుక్ల, బుసక, నల్లమట్టి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆయా గ్రామాల, మండల స్థాయిలోను ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయా టీంలలోని వారు అప్రమత్తంగా వుంటూ అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. తాను డివిజన్లోని ప్రతి రేవు వద్దకు ఆకస్మిక పర్యటనలు నిర్వహిస్తామని వివరించారు.

అక్రమ మట్టి తవ్వకాల నియంత్రణకు మండల కమిటీ

విశాలాంధ్ర-కృత్తివెన్ను: గ్రామాలలో అక్రమ మట్టి తవ్వకాలు నియంత్రణకు మండల కమిటీలు ఏర్పాటు చేసినట్లు తహాశీల్దార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలం టీంలో తహాశీల్దార్, ఎస్సై, ఎంపిడివో, సర్వేయర్, ఆర్ఐలు సభ్యులు గా ఉంటారు. గ్రామా కమిటీ లో సెక్రటరీ, స్థానిక విఆర్ఓ, విలేజ్ పోలీసు, సచివాలయం సర్వేయర్ సభ్యులు గా ఉంటారని తహాశీల్దార్ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాలలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-అవనిగడ్డ : రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సిబ్బందికి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో శనివారం నియోజకవర్గంలోని 6 మండలాల నుండి 604 పి.ఓ, అసిస్టెంట్ పి.ఓ లను రెండు బ్యాచ్లుగా ఉదయం, సాయంత్రం శిక్షణ ఇచ్చారు. పి.ఓ విధులు, ఎ.పి.ఓ విధులను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి బాల సుబ్రహ్మణ్యం, తహాశీల్దార్ కె నాగమల్లేశ్వరరావులు పర్యవేక్షించారు.

ఎండలు బాబోయ్ ఎండలు..

- భానుడి భగభగలతో పెరిగిన తీవ్రత
- అంగన్వాడి పిల్లలకు తప్పని తిప్పలు

ఎండలో ఇళ్లకు వెళ్తున్న అంగన్వాడీ పిల్లలు

విశాలాంధ్ర-కూచిపూడి: వేసవికాలం పూర్తిగా ప్రవేశించక మునుపే మార్చిలోనే గ్రామాలలో ఎండలు మండిపోతున్నాయి. గత వారం రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు 37 నుంచి 38 డిగ్రీల దాటడంతో జనజీవనం స్తంభిస్తోంది. సాధారణ ఉష్ణోగ్రతలతో పోలిస్తే ఈ ఏడాది మార్చి నెలలోనే రెండు మూడు డిగ్రీలు అదనంగా ఉష్ణోగ్రతల నమోదు అవుతున్నాయి. దీనికి తోడు వడగాలు కూడా కొనసాగడంతో ప్రజల పరిస్థితి దారుణంగా ఉంది. ఈ నేపథ్యంలో పాఠశాలలకు ఒంటిపూటబడులు ఈనెల 18నుంచి ప్రారంభించారు. అయితే అభం శుభం తెలియని అంగన్వాడి పిల్లలు మాత్రం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కేంద్రాలలో కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం ఏడు గంటలకే ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో తొమ్మిదింటికి కేంద్రాలకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితి సంభవిస్తోంది. ఆ శాఖ అధికారులు అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించకపోవడంతో పిల్లలను ఎండలో కేంద్రాలకు పంపేందుకు కొంతమంది తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. దీంతో పలు కేంద్రాలలో హాజరు శాతం కూడా తగ్గుతున్నట్లు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయినది. ఉదయం 9 గంటల నుంచి 32 డిగ్రీల ఉష్ణోగ్రతతో ప్రారంభమై మధ్యాహ్నం మూడు గంటలకు 37 నుంచి 38డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. ఈ వేసవిలో సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తాడని వాతావరణ శాఖ పేర్కొంటోంది. దీనితో వడదెబ్బలు సైతం అధికమయ్యే ప్రమాదాలు మెండుగా ఉన్నాయి. ఎండలు మండిపోతున్న ఈ తరుణంలో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. బయట పనుల కోసం తిరిగేవారు పలు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలుకుతున్నారు. పెద్దవాళ్లకే పలు సూచనలు ఇస్తున్న ఈ తరుణంలో చిన్నపిల్లల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించాలని పరిశీలకులు పేర్కొంటున్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి అయినా అధికారులు ముందు జాగ్రత్త తీసుకొని టేక్ హోమ్ రేషన్ అందజేస్తూ సాధ్యమైనంత వరకు పిల్లలను ఇంటి దగ్గర ఉండే ప్రయత్నం చేయించాలని పలువురు సూచిస్తున్నారు. లేదా ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు పెట్టి ఇళ్ళకు పంపించే ఏర్పాటు చేయాలని కూడా పేర్కొంటున్నారు. పిల్లలు గర్భిణీలు వృద్ధులు ఎండవేళలో బయటికి రాకుండా ఇంటి వద్దనే ఉండాలని వాతావరణ శాఖ పేర్కొంటుంది. ఈ జాగ్రత్తలను పరిగణలోకి తీసుకొని అంగన్వాడీ కేంద్రాలు పనిచేసే సమయాన్ని మార్పు చేసి ప్రీ స్కూలుపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం అధికారులుకు ఉందని పలువురు సూచిస్తున్నారు.

అక్రమ మద్యం రవాణా అరికట్టాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : అక్రమ మద్యం రవాణా పూర్తి స్థాయిలో అరికట్టాలని జిల్లా ఎక్సైజ్ ఎస్పీ ఆవులయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ పోలీస్ ఉన్నత అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో అక్రమ మద్యం రవాణా పూర్తిగా అడ్డుకుంటామని మద్యం గొలుసు దుకాణాలను నిషేధిస్తామని, అందుకు ఇప్పటికే బృందాలను ఏర్పాటు చేశారని ఎక్సైజ్ జిల్లా ఎస్పీ ఆవులయ్య అన్నారు. జిల్లాలోని గుడివాడ మద్యం డిపో పరిధిలో 107 ప్రభుత్వ దుకాణాలు ఉండగా, జిల్లా పరిధిలో 123 ఉన్నాయన్నారు. జిల్లాలో అక్రమ మద్యం అమ్మకాలను అధిక ధరలకు మద్యం సీసాలను విక్రయించిన 15 మంది సేల్స్మేన్లపై చర్యలు తీసకున్నామన్నారు. నియోజకవర్గంలో కప్తానుపాలెం, కోడూరు, ఏలూరు జిల్లాలోని కైకలూరులో మద్యం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు వాలంటీర్లను విధుల నుండి తొలగించామన్నారు. అక్రమ మద్యం రవాణా గొలుసు దుకాణాల నిర్వాహణాదారులపై ప్రజలు పిర్యాదులు చేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆవులయ్య అన్నారు. ఈ సమావేశాన్ని ఆర్.ఓ సుబ్రహ్మణ్యం పర్యవేక్షించగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ విటివివి సత్యనారాయణ, అవనిగడ్డ సిఐ త్రినాథ్, ఎం.ఎల్ డిపో గుడివాడ సిఐ దుర్గారావు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

కూటమితో టీడీపీ విజయం తథ్యం: శిరీష

విశాలాంధ్ర-పెడన: సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ఉమ్మడి కూటమితో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని పెడన నియోజకవర్గం ఇన్చార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు పెడన మండలం వత్తర్లపల్లి గ్రామంలో శనివారం ఆమె ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్, పెడన మండల ప్రధాన కార్యదర్శి శీరం. ప్రసాద్, పామర్తి వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లా నాగేశ్వరరావు, మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు గ్రామ ప్రజలు శ్రీమతి కాగిత శిరీషకి బ్రహ్మరథం పట్టారు.

ఎమ్మెల్యే వంశీకి బ్రహ్మరథం

విశాలాంధ్ర-గన్నవరం: ఏనికేపాడులో వైసీపీ అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వందలాది ఎకరాలు ఏలూరు కాలువక్రింద రెండవ పంటకు నీటిసదుపాయం కొరకు అక్కడ రైతులు వంశీ మోహన్ గతంలో అడుగగా వెంటనే తన స్వంత నిధులతో మోటార్లు కొని ఏర్పాటు చేశారని, ఏలూరు కాలువకట్ట పై నిర్మించుకున్న ఇండ్లు రహదారి మీరు వేశారని ఇంటింటికీ హారతులు ఇచ్చి ఆశీర్వదించారు. ఒక చిన్నా మహిళ రైతు తనకున్నా మేకపిల్లను ఇచ్చి గౌరవించింది. రామవరపాడు వెళ్లాలంటే మేము గతంలో రవిస్ కాలువ దాటాలంటే చాలా ఇబ్బందులు పడ్డామని ఆ వంతెన కూడా వంశీ మోహన్ ఏర్పాటు చేశారని అక్కడ ప్రజలు అన్నారు. ఆయన మేలు ఈ జన్మలో మార్చిపోమని అన్నారు. వంశీని ఈ సారి కూడా గెలిపించుకుంటమని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, నాయుకులు కొమ్మా కోట్లు, గన్నవరం విజయవాడ రూరల్ బాపులపాడు జెడ్పీటీసీలు అన్నవరపు ఎలిజా బేత రాణి, కాకర్ల సువర్ణ రాజు, భవాని,ఎంపీపీలు విజయవాడ రూరల్, బాపులపాడు, ఉంగుటూరు, చెన్ను ప్రసన్నకుమారి,వై నగేష్, సరోజినీ, మరియు ఏనికెపాడు ఎంపీటీసీ గంగులు, వందలాది మంది మహిళలతో సహా కార్యకర్తలు వంశీ వెంట ఉన్నారు.

కుల ఉన్మాది చంద్రబాబు: రమేష్

విశాలాంధ్ర-అవనిగడ్డ : అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం మాది కులానికి చెందిన వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుల ఉన్మాదాన్ని చూపారని ఆ పార్టీ ఎస్.సి విభాగం ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజాగళంలో భాగంగా రాయలసీమలో చంద్రబాబు మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్కి జగన్మోహన్రెడ్డి ఎం.ఎల్.ఎ సీటు ఇచ్చారని అవహేళనగా మాట్లాడిన తీరు, మాదిగల పట్ల, పేదల పట్ల చంద్రబాబుకు ఉన్న చులకన భావాన్ని యావత్ దళిత సమాజం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చంద్రబాబు విద్యార్థి దశ నుండి అనగారిన కులాల పట్ల చిన్నచూపు చూసేవాడని, తన సహచరులు చెప్పడం నిజమైందని ఇటువంటి చంద్రబాబును శంకరగిరిమాన్యాలకు పేదలు, దళితులు పంపే సమయం ఆసన్నమైందన్నారు. ఉన్నత విద్యావంతుడైన మాదిగ కులానికి చెందిన వీరాంజనేయులు పొట్టకూటి కోసం డ్రైవర్ వృత్తి చేయడం నేరమా.... పేద విద్యావంతులు, డ్రైవర్లు, చట్టసభల్లోనికి వెళ్ళకూడదా అని చంద్రబాబుని ప్రశ్నించారు.టిప్పర్ డ్రైవర్ వీరాంజనేయులను మాదిగ అని అవమానించిన చంద్రబాబు తీరుపై ఆయనకు మద్దతుగా ఉన్న కొన్ని దళిత సంఘాలు, చంద్రబాబు దళిత వ్యతిరేక విధానాలపై నోరు విప్పాలన్నారు. వయస్సు మళ్ళి వృద్ధాప్యంలో ఉన్న చంద్రబాబు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని, అటువంటి వ్యక్తిని రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే మన సమాధి మనమే త్రవ్వకున్నట్లు అవుతుందని పెత్తందారి స్వభావం, పేదలంటే చులకనగా మాట్లాడే చంద్రబాబుకి ఓట్లుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

అక్రమాలపై చర్యలు తప్పవు: తహాశీల్దార్

విశాలాంధ్ర-పెడన: మండలంలోని అన్ని గ్రామాలలో అక్రమ చేపల చెరువుల తవ్వకం, అక్రమ బుసక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసిల్దార్ హెచ్చరించారు. గ్రామ పరిధిలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులు, మండల పరిధిలో తహసిల్దార్,ఎండీఓ ఆధ్వర్యంలో ప్రత్యేక టీములు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: జిల్లాలో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదామును శనివారం తనిఖీ చేసి, తాళాలు, వాటి సీళ్లుపరిశీలించారు. గోదాముల వద్ద సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తనిఖీల్లో భాగంగా ఈరోజు ఈవీఎం గోదాము తనిఖీ చేశామని, గోదాము వద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా, సమర్థవంతంగా ఉన్నాయన్నారు. ఎన్నికల నిర్వహణకు ఎటువంటి అవరోధాలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గోదాములో ఈవీఎంలు చాలా జాగ్రత్తగా భద్రపరిచామని, ఎన్నికల నిర్వహణకు వివిధ నియోజకవర్గాలకు తగిన భద్రతతో పంపడం జరుగుతుందన్నారు. ఆయా నియోజకవర్గాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడ విసి కె. వెంకటరమణ, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపర్నెంట్ దుర్గా కిషోర్, డిటి శ్యామ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా: కాగిత

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని పెడన నియోజకవర్గ జనసేన బీజేపీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం 10వ వార్డులోని బల్లిపర్రు కాలనీ, సింగరాయపాలెం, కట్లపల్లిరోడ్ ప్రాంతాలలో ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగితకు బల్లిపర్రు కాలనీ మహిళలు అడుగడుగునా జనం నీరాజనాలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో అరాచక పాలనకు పాడి కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కృష్ణ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర పురోభివృద్ధి కోసం యువత భవిష్యత్తు కోసం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమికి ప్రజలు మద్దతు చారిత్రాత్మక అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు సొదరబోయిన ఏడుకొండలు, మాజీ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, 12వ వార్డు జనసేన పార్టీ కౌన్సిలర్ మట్టా. పావని, మాజీ కౌన్సిలర్లు పరస సూర్యనారాయణ, బూసం. ఆనందరావు, బెజవాడ నాగరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఊటుకూరి.శ్రీహరి, కమ్మగంటి వెంకటేశ్వరరావు, వెలికట్ల.ప్రసాద్, సేనాపతి అజయ్ కుమార్, వంకా ప్రసాద్, జల్దుల ఏడుకొండలు, పరసా జితేంద్ర, మహమ్మద్ హమీదుల్ల, మహమ్మద్ ఆగా, తాడిపర్తి దుర్గాప్రసాద్, బొడ్డు దీక్షా నందుడు, కొనకళ్ళ శివశంకర్ , బిజెపి నాయకులు మామిడి లక్ష్మీనారాయణ గుప్తా, కొల్లూరి రాధాకృష్ణ, జనసేన పార్టీ నాయకులుపత్తిపాటి జయకృష్ణ,మట్టా.నాని తదితరులు పాల్గొన్నారు.

విద్య ఉపాధి అవకాశాల కోసమే కాదు: డా.రమాదేవి.

విశాలాంధ్రబ్యూరో-మచిలీపట్నం: విద్య అనేది కేవలం ఉపాధి అవకాశాలు కోసమే కాదు, జీవించడానికి కావలసిన విధంగా తీర్చిదిద్దటమే బాధ్యత అని యూనివర్సిటీ న్యూస్ ఎడిటర్ డా శిష్టా రమాదేవిపాణి అన్నారు. శనివారం కృష్ణ యూనివర్సిటీ ప్రాంగణంలో భారత దేశంలో ఉన్నత విద్య అనే అంశంపై నిర్వహించిన అతిథి ఉపన్యాస కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ వ్యవస్థలో మనం ఎలాంటి ముఖ్య పాత్ర పోషిస్తున్నాము అనే విషయంపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రతి కోర్సుకు ప్రాధాన్యత వుంటుందని, కొత్త కోర్సులు అందుబాటులోకి వచ్చినంత మాత్రాన పాత కోర్సులకు నష్టం ఉండదన్నారు. దేశంలోఏభై వేల కళాశాలలు, పదకొండు వందల విశ్వవిద్యాల యాలు మధ్య ఇండియా యూనివర్సిటీస్ అసోసియేషన్ వారధిగా పనిచేస్తోందని చెప్పారు. ఏఐయూ దేశంలోని విశ్వవిద్యాలయాలకు గొడుగు లాంటిదన్నారు. డా. మాధురి సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారి,పలువురు ఆచార్యులు, సహాచార్యులు, సహాయఆచార్యులు పాల్గొన్నారు. తొలుత డా శిష్టా రమాదేవిని రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

వార్డులకు తీరిన తాగునీటి కొరత

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంచాయతీ పరిధిలో 4 వార్డులకు తాగు నీటి కొరత తీరినట్టేనని పంచాయితీ సర్పంచ్ గౌరుముచ్చు ఉమా అన్నారు. శనివాసరం లాకుల సమీపంలోని నాగాయలంక, కోడూరు పంటకాలువల మధ్యలో నూతనంగా బోర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టి బోర్ పనులు పూర్తి చేశారు. ఈ బోర్ పనులు పూర్తి కావడంతో సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ వేసవిలో భూగర్భజలాలు అడుగంటుతూ ఉంటాయని ఈ అడుగంటటంతో పూర్తి స్థాయిలో బోరు నీరు రాకపోవడంతో గ్రామస్థులకు త్రాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని ముందస్తుగానే నీటి కొరతను అధిగమించేందుకు బోర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈబోర్ ద్వారా వాటర్ ట్యాంక్కు నీరు ఎక్కించి 4,5,6,7 వార్డులకు త్రాగు నీటిని ఆదివారం నుండి పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు.

వైభవంగా శ్రీగంగానమ్మ.. పోతురాజు స్వామి వార్ల పునఃప్రతిష్ఠామహోత్సవం

పాచీన బౌద్ధ స్తూపం పోతురాజు శిలగా రూపాంతరం

విశాలాంధ్ర-చల్లపల్లి: మండలం పురిటిగడ్డలో సర్వాంగ సుందరంగా నిర్మించిన నూతన దేవాలయంలో శ్రీగంగానమ్మ, పోతురాజు స్వామి వార్ల విగ్రహ పునఃప్రతిష్టామహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఆలయ పునఃనిర్మాణ క్రమంలో పోతురాజు శిలపై బ్రాహ్మీ లిపి బయటపడగా ఘంటసాల బౌద్ధ మంటప స్థూపంగా చరిత్రకారులు పేర్కొనటంతో పోతురాజు శిల చారిత్రక నేపథ్యం వెలుగులోకి వచ్చింది. ఇక్ష్వాకుల కాలం నాటి ప్రాచీన బౌద్ధ శిలా శాసనం పోతురాజు శిలగా మలచబ డిన విషయం ఆలయ పునఃప్రతిష్టామహోత్సవ సంద ర్భంగా బయటపడటంతో పురిటిగడ్డకు చారిత్రక వైభవం సంతరించింది.

వైభవంగా ప్రతిష్టామహోత్సవం

శనివారం ఉదయం ప్రాతఃకాల పూజలు, గర్భాలయ పూజలు, గర్తన్యాసము, యంత్రములు, శిఖర ప్రతిష్ట, గం.9.36లకు అనూరాధా నక్షత్రయుక్త వృషభ లగ్నమందు విగ్రహ ప్రతిష్టామహోత్సవం కన్నుల పండువగా జరిగింది. అనంతరం బలిహరణ, మహాకుంభము, మహాపూర్ణాహుతి, అవబృధ స్నానము, వేద ఆశీర్వచన కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు దేవాలయానికి వచ్చి అమ్మవారు, స్వామివార్లను దర్శించుకున్నారు. పోతురాజు శిలపై ఉన్న లిపిని, చారిత్రక నేపథ్యాన్ని ఆలయ కమిటీ పెద్దలు నాదెళ్ల శివరామకృష్ణ తెలియచేశారు. శ్రీవిద్యోపాసకులు, శతాధిక ప్రతిష్టాచార్య కొత్తూరి సత్యనారాయణ మూర్తి బ్రహ్మత్వంలో ప్రతిష్టామహోత్సవం జరిగింది. ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రముకులు, గ్రామస్థులు పెద్దఎత్తున ప్రతిష్టామహోత్సవం పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసమారాధన జరిగింది. మధ్యాహ్నం గ్రామ సంబర కార్యక్రమం సందడిగా జరిగింది. పంబల స్వామి పూజల అనంతరం శ్రీగంగానమ్మ ఘటం పోతరాజు స్వామి వారి గడలకు కృష్ణానదీ స్నానాలు, మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

మంచినీటి చెరువులు నింపాలి: కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-మచిలీపట్నం: వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఏర్పడకూడదని, అందుకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వారి చాంబర్లో ఇరిగేషన్, పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించి కాలువలకు నీటి విడుదల, వేసవిలో తాగునీటి సరఫరా అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదీన పులిచింతల నుండి తాగునీటి కోసం నీరు విడుదల చేస్తున్నారని, జిల్లాకు అవి చేరేటప్పటికీ మూడు నాలుగు రోజులు పట్టవచ్చని అన్నారు. జిల్లాలో ముఖ్యంగా బందరు, బంటుమిల్లి, కృత్తివెన్ను, నాగాయలంక, కోడూరు వంటి శివారు ప్రాంతాలకు కాలువల ద్వారా నీరు చేరేలా, కాలువలు శుభ్రంగా సిద్ధంగా ఉంచాలన్నారు. శివారు ప్రాంతాల గ్రామాల్లో తాగునీటి చెరువులు నిండేలా ప్రాధాన్యత నివ్వాలన్నారు. కాలువలకు నీటిని వదిలినప్పుడు ఆ నీటిని ఇతర అవసరాలకు మళ్లించకుండా కేవలం తాగునీటికే వినియోగించేలా కాలువలపై రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ సంబంధిత శాఖల సిబ్బందితో పహారా బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో ఎక్కడ తాగునీటి సమస్య రాకూడదని, అందుకు అనుగుణంగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈటీ జే హెచ్ ప్రసాద్ బాబు, డిపిఓ నాగేశ్వర నాయక్, డ్రైనేజీ ఈఈ ఆర్.విజయలక్ష్మి, ఇరిగేషన్ డిఈ మురళి పాల్గొన్నారు.

సంక్షేమ సృష్టికర్త జగన్ను ఆశీర్వదించండి

విశాలాంధ్ర - బంటుమిల్లి : ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న సంక్షేమ సృష్టికర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డిని నిండుమనస్సుతో ఆశీర్వదించి మరల ముఖ్యమంత్రిని చేసుకుందామని పెడన అసెంబ్లి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి ఉప్పాల రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు .మండల పరిదిలోని చోరంపూడి, మల్లంపూడి గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో శనివారం వైసీపీ మండల అధ్యక్షులు మహేష్ సారథ్యంలో పెడన అసెంబ్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఉప్పాల రాము, కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు ఉప్పాల హారిక ప్రజాదీవెన యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు ప్రతి గడపకు వెళ్ళి గత ఐదేళ్ల పాలనలో ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాల ధ్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించారన్నారు. తనపై నమ్మకముంచి పెడన అసెంబ్లి నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా బాధ్యతలు అప్పగించిన జగనన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. స్థానికంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి ఎంపిపి వెలివెల చినబాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమాని శ్రీనివాసరావు, ముత్యాల నాగేశ్వరరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ఆయాగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రామంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని ఎస్ఐ శ్రీనివాస్ అరెస్టు చేశారు. శనివారం ఐనపూరుకి చెందిన చాట్రగడ్డ రవి వద్ద 14 మద్యం సీసాలు, రూ.2100 పమిడిముక్కల నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావటంతో సిబ్బందితో దాడి చేసి అతన్ని అరెస్టు చేసి మద్యం,నగదు సీజ్ చేశామని తెలిపారు. జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి ఉత్తర్వులు మేరకు డీఎస్పీ శ్రీకాంత్ ఆదేశా లతో పమిడిముక్కల సి.ఐ.కిషోర్ బాబు పర్యవేక్షిణలో మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ప్రశాంతత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నామని ఇలాంటి సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

ప్రజల దాహార్తి తీర్చాలి: జనసేన

విశాలాంధ్ర-అవనిగడ్డ : పంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని మండల జనసేన అధ్యక్షులు గుడివాక శేషుబాబు అన్నారు. సింహాద్రి కాలనీ వాసులు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడుతూ ఎం.ఎల్.ఎ సింహాద్రి కార్యాలయానికి వెళ్ళి వారి గోడు వినిపించినా స్పందించలేదని గుడివాక అన్నారు. శనివారం సింహాద్రి కాలనీ వాసులతో పాటు ఖాళీ బిందెలతో నిరసన తెలిపి మాట్లాడారు. పంచాయితీ అధికారులు తక్షణమే స్పందించకపోతే జనసేన పార్టీ తరుపున మంచినీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో మంచినీటి సమస్య ఏర్పడితే అధికారులు స్పందించలేదని జల్జీవన్ మిషన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్న మంచినీటి కొరత లేకుండా జిల్లా కలెక్టర్ ముందస్తు హెచ్చరికలు జారీ చేసినా.... అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకపోవడం వారి పనితనానికి నిదర్శనం అన్నారు. తక్షణమే స్పందించి మరొక కొత్త బోరు వేయాలని, బోరు వేసే వరకు ట్యాంకర్ల ద్వారా త్రాగు నీరు అందించే వరకు చర్యలు తీసుకోవాలని ఎం.పి.టి.సి మెంబర్ బొప్పణ బాణు డిమాండ్ చేశారు. సమస్యలకు స్పందించని వైసిపి నాయకులు ఓట్లు అడగడానికి అర్హత లేదని ఎం.పి.టి.సి కటికల వసంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కమ్మిలి సాయి భార్గవ, గుడివాక రామాంజనేయులు, రాజేష్, తుంగల నరేష్, లక్ష్మణ్లతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ హుండీల ఆదాయం రూ.కోటి ఏడు లక్షలు
చిన్న తిరునాళ్ళ ఆదాయం.. రూ.50లక్షలు

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి హుండీల లెక్కింపు శనివారం నిర్వహించారు. జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు డిప్యూటీ చేసిన పుత్రే మారెమ్మ, గ్రూప్ టెంపుల్ అధికారి, యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు జరిగింది. సాధారణ కాత ఆదాయం రూ.1,07,31,211 రాగా, విదేశీ యుఎస్ఏ 9 డాలర్లు. ఏయుఎస్ 50 డాలర్లు, సింగపూర్ డాలర్లు 10 వచ్చాయి. బంగారం 135 గ్రాములు, వెండి కేజీ 350 గ్రాములు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కే రమేష్ నాయుడు విలేకర్లకు తెలిపారు. అలాగే చిన్న తిరునాళ్ళ సందర్బంగా..ప్రసాదాలు. దర్శనం.. ప్రత్యేక సేవలు. తాత్కాలిక షాపుల ద్వారా. కేశ ఖండన శాల ద్వారా డొనేషన్లు ద్వారా రూ.50 లక్షల 60వేల.405 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు.

బాపట్ల-చుండూరు మధ్య విద్యుద్దీకరణతో సహా మూడవ లైను ప్రారంభం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దక్షిణ మధ్య రైల్వే సామర్థ్య పెంపు దిశగా మౌళిక సౌకర్యాల అభివృద్ధి దిశగా దృష్టిని సారిస్తోంది. ఇందులో భాగంగా బాపట్ల-చుండూరుల మధ్య 32 కిమీ. నిడివి గల మరో సెక్షన్ విజయవంతంగా పూర్తి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ 'గూడూరు ట్రిప్లింగ్-విద్యుదీకరణ ప్రాజెక్టులో అంతర్భాగంగా బాగంగా సూరారెడ్డిపాలెం-చుండూరుల మధ్య విద్యుదీకరించబడిన 106 కిమీ.ల మూడవ లైన్ పనులు పూర్తి చేసినట్లు అయ్యింది. విజయవాడ-గూడూరుల మధ్య కోస్తా తీరం వెంట గ్రాండ్ ట్రంక్ మార్గంలో దేశంలోని ఉత్తర-ఈశాన్య ప్రాంతాలను దక్షిణ భారత ప్రదేశాలను అనుసంధానిస్తుంది. ప్రస్తుతం ఈ మార్గం నానాటికీ పెరుగుతున్న ప్రయాణికుల-సరుకు రవాణా రాకపోకలతో అత్యంత రద్దీగా మారడం కారణంగా అత్యంత కీలకమైన ఈ సెక్షను విజయవాడ- గూడూరుల మధ్య 288 కిమీ.ల నిడివి గల మూడవ లైనును 2015-16 సంవత్సరంలో రూ.3246 కోట్ల వ్యయంతో మంజూరు చేశారు. ఈ ప్రాజెక్టును రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ నిర్వహిస్తోంది.ఇప్పటికే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గూడూరు -సింగరాయకొండల మధ్య 127కిమీ.ల,బాపట్ల - సూరారెడ్డిపాలెంల మధ్య గల 74 కిమీ.ల నిడివి గల మార్గాలు విజయవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.ప్రస్తుతం బాపట్ల-చుండూరుల మధ్య 32 కిమీ.ల పొడవు గల విద్యుదీకృత మూడవ మార్గం ప్రారంభించబడడంతో మొత్తం 233 కిమీ.ల నిడివి గల మార్గం అందుబాటులోకి రావడం జరిగినట్లు అయ్యింది.

దేవాలయ భూములు కౌలు వేలం

విశాలాంధ్ర- నందిగామ: దామలూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం,శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాలకు సంబంధించిన 98.92 ఎకరాల భూములకు ఏప్రిల్ 6న దేవాదాయ శాఖ నిబంధనలు కనుగుణంగా కౌలు టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వాసిరెడ్డి భూపాల్ తెలిపారు. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన దాములూరు గ్రామంలోని 7.26 సెంట్ల భూమికి ఆలయ ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు, శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయా ప్రాంగణంలో అదేరోజు ఉదయం 11 గంటలకు సంగమేశ్వర స్వామి ఆలయానికి చెందిన దామలూరు గ్రామం శివారులోని 64.73 సెంట్లు, తొర్ర గుడిపాడు గ్రామ శివారులోని 25.23 సెంట్లు, వీరులపాడు మండలం పల్లంపల్లి గ్రామ శివారులోని 1.70 సెంట్ల భూములకు జరిగే వేలం పాటలకు ఆసక్తి గల రైతులు పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు.

ప్రలోభాలకు లోనుకాకండి: ఏసీపీ

విశాలాంధ్ర-వీరులపాడు: ఎన్నికల నియమావళి అనుసరించి ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలలో పాల్గొనరాదని ఏసీపీ బి.రవి కిరణ్ హెచ్చరించారు. వీరులపాడు మండలం జుజ్జూరు కేంద్రం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమానికి శనివారం హాజరయ్యారు. ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. మద్యం తరలించటం, చేరవేయటం తీవ్రమైనా చర్యగా పరిగణిస్తామని, గొడవలకు వెళ్లి తమ జీవితాలని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నందిగామ రూరల్ సిఐ చంద్ర శేఖర్, ఎస్సై మహా లక్ష్మడు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మామిడి తోటలు పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-గంపలగూడెం: వాతావరణంలో అనూహ్య మార్పులు పూత దశలో తామర పురుగు ఉధృతి తదితర కారణాల వలన ఈ సంవత్సరం మామిడి దిగుబడి ఆశించిన స్థాయిలో లేదని మామిడి పరిశోధన స్థానం నూజివీడు కీటక శాస్త్రవేత్త డాక్టర్ జి.శాలి రాజు తెలిపారు. శనివారం మండలంలోని అనుముల్లంక, కనుమూరు గ్రామాల్లోని మామిడి తోటలను ఉద్యాన వన శాఖ అధికారి సోహైల్ అహ్మద్, స్థానిక రైతులు, రైతు సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం కాయ పెరిగే దశలో ఆశించే కాయ పుచ్చు పురుగు, పండు ఈగ సమగ్ర యాజమాన్యం, నీటి మరియు ఎరువుల యాజమాన్యం అంశాల మీద రైతులకు పలు సూచనలు చేశారు. కాయ నాణ్యతను పెంపొందించి తద్వారా అధిక ధర, అధికాదాయం పొందుటకు రైతులు పాటించవలసిన మెలుకువలను రైతులకు వివరించారు. ఇటీవల రైతు సంఘం నాయకులు మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుకు మెమోరాండం అందజేయగా దానికి స్పందనగా శాస్త్రవేత్తలు తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్ది రెడ్డి. వెంకట్ రెడ్డి, మామిడి రైతు సంఘం అధ్యక్షులు చెరుకు. వీరారెడ్డి, అత్తులూరి. రామిరెడ్డి ,గుర్రం .శేషగిరిరావు పలువురు మామిడి రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడే వజ్రాయుధం ఓటు: కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఓటు ప్రజా స్వామ్య వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడే గొప్ప వజ్రాయుధమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. స్థానిక బీఆర్ అంబేద్కర్ సామా జిక న్యాయ మహాశిల్పం ప్రాంగణం వద్ద సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిఫిషన్ కార్యక్రమంలో భాగంగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 2కే రన్‌ను జిల్లా కలెక్టర్, సీపీ కాంతిరాణా టాటా, జేసీ డా.సంపత్‌కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటు వేయటం రాజకీయ పార్టీలకు సంబంధించిందనే భావనతో కొందరు అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోకుండా నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజా స్వామ్య వ్యవస్థను కాపాడి దేశ భవిష్యత్తును నిర్దేశించేది ఓటు హక్కు అని ప్రజాలు గుర్తించాల్సిన అవసరముందన్నారు. ప్రతి ఏటరు ఓటు వివరాలు, పోలింగ్ స్టేషన్ వివరాలు వంటివి తెలుసుకునేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రలోభాలు లేని వాతావరణంలో ఎథికల్ ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవుతుందన్నారు. విలువైన ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నగర పాలక సంస్థ, పోలీస్, రెవిన్యూ శాఖల అధికారులను అభినందించారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు కొత్తగా ఓటు నమోదుకు వీలు కల్పించేందుకు ఫారం 6 స్వీకరించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. సీపీ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమంలో భాగంగా 2కే రన్ నిర్వహించటం అభినందనీయమన్నారు. ఎంతో మంది త్యాగాలు, విప్లవాలు, పోరాటల ఫలితంగా అత్యున్నత ప్రజాస్వామ్యం మనకు లభించిందన్నారు. దీన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యం, ఓటు హక్కు ఇవన్నీ విశిష్ట అంశాలని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఏఆర్, సీవిల్, సీఆర్‌పీఎఫ్ తదితర విభాగాలు పని చేస్తున్నాయని తెలిపారు. జేసీ, వీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. మే 13వ తేదీన జరిగే పోలింగ్ రోజున ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న అర్బన్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ కార్యక్రమంతో పాటు 2కే రన్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరావు, కేఆర్‌సీ స్పెషల్ డీసీ కిరణ్‌మయి, ఆర్డీవో భవానీశంకర్, వీఎంసీ అడిషనల్ కమిషనర్‌లు మహేష్, సత్యవతి సీపీ ప్రసాద్, సీఇ ప్రభాకర్‌రావు, సీఎంహెచ్‌వో రత్నావళి పాల్గొన్నారు.

క్రీస్తు సందేశం ప్రపంచ శాంతికి నాంది కావాలి..

- బిషప్లు జోసఫ్ రాజారావు, జార్జి కొర్నిలియస్
- ఉల్లాసంగా 'రన్ ఫర్ జీసస్'

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: సిలువ మరణం ద్వారా పునరుత్థానుడైన క్రీస్తు సందేశం ప్రపంచ శాంతి సందేశం కావాలని విజయవాడ కేథలిక్ డయోసిస్ మోస్ట్. రెవ. బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు, కృష్ణా- గోదావరి డయోసిస్ సియస్ మోస్ట్. రెవ. బిషప్ టి.జార్జి కొర్నిలియస్ ఉద్ఘాటించారు. ఏపీ ఫెడరేషన్ ఆఫ్ తెలుగు చర్చెస్, నగర క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఉత్సాహంగా 'రన్ ఫర్ జీసస్' (యేసు కొరకు పరుగు) భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈస్టర్ (పాస్కా) పర్వదినం సందర్భంగా బెంజిసర్కిల్ సమీపంలోని నిర్మలా హైస్కూల్ ప్రక్కన సెయింట్ పాల్స్ కథెడ్రల్ (చర్చి) ప్రాంగణంలో శనివారం ఉదయం ఆర్సియం బిషప్ జోసఫ్ రాజారావు, సియస్ బిషప్ టి. జార్జి కొర్నిలియస్, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, 'రన్ ఫర్ జీసస్' ఏపీ స్టేట్ కో-ఆర్డినేటర్ బెల్లంకొండ శివాజి రాజు, రెవ. అల్లూరి విశ్వప్రసాద్, రెవ. ఎస్. జయకుమార్ బాబు, రెవ. శీలం ప్రవీణ్, వైఎస్సాఆర్ పార్టీ తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి దేవినేని అవినాష్ తదితరులు మృత్యుంజేయుడైన క్రీస్తును స్వాగతిస్తూ కాగడాలు వెలిగించి ఆనందోత్సాహాల మధ్య 'రన్ ఫర్ జీసస్' భారీ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ జోసఫ్ రాజారావు మాట్లాడుతూ మానవునికి సిలువ శక్తినిస్తుందన్నారు. సిలువ మరణాన్ని జయిస్తుందన్నారు. సియస్ఐ బిషప్ టి.జార్జి కొర్నిలియస్ మాట్లాడుతూ విజయవాడలో భారీఎత్తున నిర్వహిస్తున్న రన్ ఫర్ జీసస్ ప్రపంచ శాంతికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. అన్ని క్రైస్తవ సంఘాలు నగరంలో ఒకే వేదికపైకి వచ్చి ప్రపంచశాంతి కోసం గత 14 సంవత్సరాలు యేసు కోసం పరుగు నిర్వహించటం క్రైస్తవుల ఐక్యతను తెలియజేస్తుందన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్, సెయింట్ పాల్స్ కథెడ్రల్ ప్యారీస్ ప్రీస్ట్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్ ముగింపు సందేశమిస్తూ 40 రోజులపాటు కొనసాగిన యేసుక్రీస్తు తపస్సు (శ్రమల) కాలంలో క్రైస్తవులు ఉపవాస ప్రార్థనల అనంతరం, క్రైస్తవ సంఘాలన్ని 'రన్ ఫర్ జీసస్' ర్యాలీలో పాల్గొని పునరుత్థానుడైన క్రీస్తును స్వాగతించటం శాంతిసందేశానికి గుర్తుగా నిలుస్తుందన్నారు. యేసుక్రీస్తు ప్రేమ స్వచ్ఛమైనదని చాటి చెప్పడమే ఈ 'రన్ ఫర్ జీసస్' ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సెయింట్ పాల్స్ కథెడ్రల్ నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు, సిద్ధార్థ కాలేజి రోడ్డు, మదర్ థెరిస్సా సర్కిల్, శిఖామణి సెంటర్ మీదుగా స్టేట్ గెస్ట్ హౌస్ దగ్గర సెయింట్ పాల్స్ బసిలికా సియస్ చర్చి ప్రాంగణానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో స్టేట్ కో-ఆర్డినేటర్ రెవ. బెల్లంకొండ శివాజిరాజు, విజయవాడ కో- ఆర్డినేటర్ రెవ. ఎస్. జయకుమార్ బాబు, క్రైస్తవ సంఘాల హెడ్స్, ప్రతినిధులు రెవ. అల్లూరి విశ్వప్రసాద్, రెవ. శీలం ప్రవీణ్, రెవ. బందెల దయానందం, రెవ.బి. రవికాంత్, రెవ. బిరా రాజు, రెవ. రబ్బాని, సిరిపురపు గ్రేటన్, ఐ. కరుణానిధి, డి. ఫిలోమిన్ కుమార్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించి, పాల్గొన్నారు.

వేధింపులు తాళలేక వివాహిత మృతి

విశాలాంధ్ర- కంచికచర్ల: భర్త, అత్తమామల వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామంలో చోటు చేసుకుంది. అంగరంగ వైభవంగా తమ కుమార్తె వివాహం చేసి, ఏడాది గడిచిందో లేదో, తమకు పుట్టెడు దుఃఖం మిగిల్చి శ్రీలక్ష్మి మృతి చెందడంతో తల్లిదండ్రులు కుమిలిపోతున్నారు. పోలీసుల వివరాల ప్రకారం కంచికచర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన గొంది పూర్ణచంద్రరావు, నాగమల్లేశ్వరరావుల కుమార్తె శ్రీలక్ష్మి(24)ని, పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామానికి చెందిన కసుకుర్తి సతీష్‌తో కొత్తపేట గ్రామంలో ఏడాది క్రితం ఆడంబరంగా వివాహం చేశారు. ఇరువురు సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ హైదరాబాదులో ఇల్లు అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. శ్రీలక్ష్మి రెండుసార్లు గర్భం దాల్చటం, అబార్షన్ అవడం జరిగాయి. దీంతో శ్రీ లక్ష్మి తన పుట్టిల్లు అయిన కొత్తపేట వచ్చి తన తల్లిదండ్రుల వద్దే విశ్రాంతి తీసుకుంటున్నది. ఈ క్రమంలోనే అత్తమామలు, భర్త నుంచి వేధింపులు ప్రారంభమయ్యాయి. మాకు వారసులు కావాలి, నీకు పిల్లలు పుట్టరు, మాకు దరిద్రంగా దాపురించావు, ఇక నీకు గర్భం నిలవదు, మీ పుట్టింటి దగ్గరే చనిపో, హైదరాబాద్ వస్తే నిన్ను చంపటం ఖాయం అని ఫోన్లో భర్త, అత్తమామలు బెదిరించారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం భర్త సతీష్ కొత్తపేట వచ్చి వెళ్ళాడు. అప్పటినుండి శ్రీలక్ష్మి అన్న పానీయాలు మానేసింది. ఏం జరిగిందని తల్లిదండ్రులు బతిమాలటంతో, అత్త మామ భర్త పెడుతున్న ఇబ్బందులు చెప్పి కన్నీరు మున్నీరుగా విలపించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తల్లిదండ్రులు ఇరువురు బయటికి వెళ్లిన సమయంలో శ్రీలక్ష్మి ఇంట్లో చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బయట నుండి వచ్చిన తల్లిదండ్రులు హుటాహుటిన శ్రీలక్ష్మిని ఇబ్రహీంపట్నంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించగా, అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆత్మహత్యకు కారణమైన భర్త సతీష్, అత్త సత్యవతి, మామ కసుకుర్తి నరసింహారావులపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని శనివారం తల్లి కంచికచర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

ప్రముఖ గుండె వ్యాదుల ప్రత్యేక నిపుణులు శ్రీమన్నారాయణ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : అకస్మిక హృద్రోగ సమయంలో సీపీర్ వల్ల 60 నుంచి 80 శాతం మందికి తిరిగి గుండె కొట్టుకునేట్లు చేయవచ్చని అందుకు సీపీఆర్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ గుండె వ్యాదుల ప్రత్యేక నిపుణులు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు. స్థానిక వాసవ్య నర్సింగ్ హోం ఆధ్వర్యంలో డా.సమరం అధ్యక్షతన అకస్మిక హృద్రోగ మరణాలు అనే అంశంపై శనివారం డా.శ్రీమన్నారాయణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాంతంతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాల్లో హృద్రోగ మరణాలు సంబవిస్తున్నాయని, ఆమెరికన్ కార్డియాక్ అసోసియేషన్ లెక్కల ప్రకారం ఈ దేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి గుండె సంబంధమైన సమస్యలు వచ్చి ప్రతి 38 సెకన్లుకు ఒక వ్యక్తి మరణిస్తున్నారన్నారు. వీటిలో అకస్మిక హృద్రోగ మరణాలు కూడా ఉన్నాయని, ఈ మరణాలు కొందరిలో స్పష్టమైన కారణం కనబడదన్నారు. కానీ తలకు గట్టి దెబ్బ తగలటం, నీటిలో మునిపోవటం, గాలి అందకపోవటం, కరెంట్ షాక్ వంటివి కూడా ఆకస్మిక మరణాలకు కారణాలన్నారు. ఆదునిక జీవనశైలి ఒక కారణమైతే, రక్తపోటు, మదుమేహం, చెటు కొలస్ట్రాల్; స్థూలకాయం, అహార లోపాలు కూడా ప్రత్యేక్షంగానో, పరోక్షంగానో అకస్మిక గెండె మరణాలకు కారణమవుతాయన్నారు. వంశపారం పర్యంగా సంబవించే హృద్రోగ వ్యాదులు కూడా ఆకస్మిక మరణాలకు కారణాలన్నారు. ఆరోగ్యమైన జీవనశైలి, క్రమం తప్పక వ్యాయామం, మంచి నిద్ర, మానసిక ప్రశాంతత, క్రమం తప్పక ఆరోగ్య పరీక్షలు అకస్మిక హృద్రోగ మరణాలను నివారించవచటానికి తోడ్పడతాయన్నారు. ఇందుకు సీపీఆర్ ప్రక్రియ అద్భుతంగా తోడ్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మారు పాల్గొన్నారు.

నిద్రాణమైన మహిళా శక్తిని మేల్కొలపాలి: రజని

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్: మహిళల రక్షణకు ఎన్నో చట్టాలు వస్తున్నాయని మహిళలలో నిద్రాణమైన శక్తిని మేల్కొలపాలని విజయనగరం జిల్లా ప్రధమ అదనపు జిల్లా న్యాయమూర్తి గూడూరి రజని అన్నారు. శనివారం సాయంత్రం లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ అంజలి, దుర్గా తేజ, గీతాంజలి, ఎక్సరే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో హనుమంతరాయ గ్రంథాలయం కళావేదికపై మహిళా దినోత్సవం సందర్భంగా భారత మహిళా శిరోమణి అవార్డుల ప్రదానం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రజని ప్రసంగిస్తూ మహిళలు విశ్వవ్యాపితంగా అన్ని రంగాలలో ఉన్నత, ఉత్తమ స్థానాలలో వెలుగొందుతూ గౌరవింపబడుతున్నారన్నారు. నేటి యువతరం లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో మహిళా వికాసానికి కృషిచేయాలన్నారు. మహిళలు ఆత్మన్యూనతా భావం విడనాడి ముందడుగు వేయాలని రజని సూచించారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు మరొక ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ మహిళాభ్యుదయమే దేశప్రగతికి సోపానమన్నారు. సంస్కృతి సంప్రదాయాల వికాసం మహిళలతోనే సాధ్యమని, సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో కీలకమైనదని, ఉత్కృష్టమైనదన్నారు. తమ ప్రతిభా పాటవాలతో అన్ని రంగాలలో పురుషులతో దీటుగా దూసుకువెళుతూ ప్రజ్ఞను చాటుకుంటున్న మహిళాశక్తిని ప్రశంసించారు. సిద్ధార్థ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సిరిపురపు పద్మజ మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలయితే ఆమె కుటుంబం అంతటినీ విజ్ఞాన వంతుల్ని చేయగలదన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ప్రతిఘటించి స్త్రీకి రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. స్త్రీ ఔన్నత్యాన్ని గుర్తించి పవిత్రతను కాపాడే సంస్కృతి భారతదేశానిదని ఆ సంస్కృతికి పట్టుకొమ్మలుగా నిలిచి సంపన్నులుగా ఎదిగిన మహిళలను గౌరవించుకోవడమే మన సదాచారమన్నారు. లయన్స్ క్లబ్ దుర్గాతేజ అధ్యక్షులు డాక్టర్ యక్కటి సుధాకర్ బాబు సభాధ్యక్షులుగా కుటుంబానికి మూల స్థంభం స్త్రీ అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం ప్రసంగిస్తూ పురుషాధిక్య సమాజంలో మహిళ బానిస కాదని కుటుంబానికి, సమాజానికి భరోసా అన్నారు. సభలో ఎక్సరే అధ్యక్షులు కొల్లూరి, వాకర్స్ మాజీ జిల్లా గవర్నర్లు నూకల వెంకట సాంబశివరావు, డివిఎస్ రామలింగరాజు, డాక్టర్ మేజర్ చింతా శ్రీనివాసరావు, సేవా రత్న ముంజంపల్లి శివకుమార్ గౌరవ అతిథులుగా సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తూ మంచి చెడుల విశ్లేషణతో జాతిని జాగృతి పరుస్తూ దేశ భవిష్యత్తును ప్రగతి పథం వైపు నడిపిస్తున్న మహిళలు దేశ ప్రగతికి ప్రతిరూపాలన్నారు. ప్రత్యేక అతిథిగా సినీ హాస్య నటుడు కాదంబరి కిరణ్ సినీ రంగంలో తన అనుభవాలను వివరించారు. ఈ సందర్భంగా భారత మహిళా శిరోమణి అవార్డు తో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ డి దేవికారాణి శిల్పి ఉడయార్ (తాడేపల్లిగూడెం), తొలి తెలుగు దివ్వె పిల్లి లక్ష్మీ తులసి, కాట్రగడ్డ రజని(గుడివాడ), ధన దుర్గ(హైదరాబాదు), యర్రమూతి విజయ(నెల్లూరు), డి సరిత (హైదరాబాదు), చారుగుండ్ల పద్మావతి(జగ్గయ్యపేట), కెవిఎల్ శ్రీకన్యా రావు(నెల్లూరు), కోవూరు ఉమాదేవి(బెంగళూర్), యక్కటి విజయదుర్గా పావని, కందుల శారదావాణి, ఎస్కె మెహ రున్నీసా, అన్నాబత్తుల వెంకట రమణ, దోసపాటి పద్మ జ, అన్నె కుసుమ, పేరం త్రివేణిరెడ్డి, అనుమాలశెట్టి అంజని, కె శారద, గూడపాటి సుగుణ, బత్తుల మహేశ్వరి, టి జి పద్మావతి లను సత్కరించారు. సభ ప్రారంభానికి ముందు మహిళాభ్యుదయాన్ని కాంక్షిస్తూ సామినేని శైలజ నిర్వహణ లో జరిగిన మహిళా కవి సమ్మేళనంలో కె శ్రీగాయిత్రి, సి హెచ్ అన్నామణి, కొల్లా జయశ్రీ, వి శ్రీఉమామహేశ్వరి, ఎ ఉషాకు మారి, తుమ్మల స్నిగ్ధమాధవి తదితరుల కవితలు సమాజంలోని సమస్యలపై పలువురిని ఆలోచింపచేస్తూ సాగాయి. సభా కార్యక్రమాన్ని ఎక్సరే కార్యదర్శి బి ఆంజనేయరాజు పర్యవేక్షించగా కందికొండ రవికిరణ్, సి హెచ్ వి సుబ్బయ్య, కొల్లూరి కనకవల్లి, దుంపల లక్ష్మీకుమారి, మందా రాము, గుర్రం ఏడుకొండలు, కొండాయగుంట రాము, పొత్తూరి సీతారామారావు, గోపు రాము నిర్వహణా సహకారాన్ని అందించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

జగనన్న కాలనీలో విద్యుత్‌లైన్ల ఏర్పాటు

జనసేన ఫిర్యాదుతో నిలిచిన పనులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పుట్రేల రోడ్డులో జగనన్న కాలనీ లేఅవుట్‌లో నూతనంగా విద్యుత్ లైన్లను ఏర్పాటు చేస్తుండగా, జనసేన నాయకులు చేసిన ఫిర్యాదుతో నిలిచిపోయాయి. జగనన్న కాలనీ పేరుతో ప్రభుత్వం నూతనంగా ఇక్కడ లేఅవుట్ ఏర్పాటు చేసింది. గ్రావిల్‌తో రహదారులు, ప్లాట్లను ఏర్పాటు చేసినప్పటికీ, స్థలాల పంపిణీ, మౌలిక సదుపాయాలైన తాగునీరు, విద్యుత్ సదుపాయాల ఏర్పాటులో జాప్యం నెలకొంది. ఈ విషయమై గతంలో జనసేన నాయకత్వం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసింది. మౌలిక సదుపాయాలు కల్పించి, పేదలకు నివేశనస్థలాలు అందించాలని డిమాండ్ చేసింది. ఈలోగా ఎన్నికల భేరీ మోగటంతో విషయం మరుగున పడింది. తాజాగా శనివారం విద్యుత్ శాఖ అధికారులు ఇక్కడ కొత్త విద్యుత్‌స్తంభాలతో విద్యుత్ సదుపాయ ఏర్పాట్లు చేపట్టారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకుడు తోట కృష్ణకిషోర్ అక్కడికి చేరుకుని, నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్లు, అదనంగా అక్కడికి చేర్చిన స్తంభాల ఫోటోలు, వీడియోలతో సి.విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఎన్నికల అధికారులు అక్కడికి చేరుకుని, పనులు నిలిపివేసి, ఈ విషయాన్ని ఫిర్యాదుదారునికి తెలిపారు. అసలు ఈ పనులు చేపట్టిన అధికారులపై చర్యల గురించి ఆయన ప్రశ్నించగా, అధికారులు సమాధానం దాటవేసినట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కమీషన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

టీడీపీ మేనిఫెస్టో కరపత్రాల పంపిణీ



విశాలాంధ్ర-కంచికచర్ల : టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కంచికచర్ల పట్టణంలో గల వసంత కాలనీలో జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి జాతీయ నాయకులు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ ప్యాక్ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలన్న నందిగామ నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థిని తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంట్ సభ్యులు శివనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు గుర్రం రామకృష్ణ, బూత్ కన్వీనర్ కేబుల్ ప్రసాద్, ఇమ్రాన్, జనసేన నాయకులు నాయన సతీష్, తోట ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు: శ్రీరాం రాజగోపాల్

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : వ్యవస్థ విధానాల్లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. శనివారం ఆయన నివాసంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించబోతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే తన విజయం కూడా ఖాయమన్నారు. యువత భవితకు కావాల్సిన నమ్మకం జగన్మోహన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేదన్నారు. రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పులు పాలు చేశాడు ఒకటో తారీకు నాటికి ఎవరికీ జీతాలు అందడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. టిడిపి, బిజెపి, జనసేన చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, దివాలా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలని లక్ష్యంతో మూడు పార్టీలు జతకట్టాయని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో వచ్చిన తర్వాత నుంచి ఇప్పటివరకు ఏడుసార్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు. మన కూటమి అధికారంలోకి రాగానే కరెంటు చార్జీలు పెంపు ఉండదని హామీ ఇస్తున్నామన్నారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత తెరుస్తామన్నారు. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ. 20000 అందజేస్తామన్నారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు.18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు రూ.ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూడా ఉంటుందన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలిచి వారికి న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కీసర రాంబాబు, అన్నెపాగ ప్రఫుల్ల శ్రీకాంత్,కర్రి శేషగిరిరావు (చిన్న), గొట్టే నాగరాజు, ఈమని కిషోర్,తిమ్మసర్తి రామారావు, మన్నే నారాయణరావు, సిమ్మసర్తి వెంకటేశ్వరరావు, మొగిలి శ్రీనివాసరావు, సూరా సతీష్, మూలకారపు నవీన్, బాబు, మొగిలి సైదులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము - యస్ అమరవరం

కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్.జిల్లా

టెండర్ ప్రకటన తేది : 30-03-2024

యన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, యస్ అమరవరం గ్రామపంచాయతీ పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-01, మొత్తం ముగ్గురు వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, ది.01-04-2024న వ తేదీ మధ్యాహ్నం గం.12.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జతపరచగలరు. టెండర్ల కాలపరిమితి 01.04.2024 టు 31.03.2025 వరకు అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

వ.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	రక్షిత మంచినీటి సరఫరా,	ది.1-4-2024 నుండి ది.31-03-2025 వరకు	1000/-
2	వీధిదీపాల రిపేరు పనులు,		1000/-
3	పారిశుద్ధ్యం నిర్వహణ		1000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీ కొదాటి సీతారాం, సర్పంచ్, యస్ అమరవరం
శ్రీమతి సి.హెచ్ వనిత, కార్యదర్శి, యస్ అమరవరం

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ, అరండల్‌పేట, డోరు నెం. 28-24-38రు కాపురస్తురాలైన మహ్మద్ బాషాగారి భార్య షబానా బేగంగారి సంతాయిష్ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నా క్లయింటు విజయవాడ మరియు పెనమలూరు కాపురస్తులు అబ్దుల్ గఫార్ మరియు షేక్ ఫాతిమున్నీసా గార్ల వారసులు అయినటువంటి (1) అరల లక్ష్మి, భర్త భీమ్‌సేన్, (2) షేక్ మస్తాన్, తండ్రి అబ్దుల్ గఫార్, (3) షేక్ హసీనా, భర్త రవూఫ్, (4) ఎం.డి. తాహెరా, భర్త ఎం.డి.సలాం, (5) అబ్దుల్ శిరాజున్నీసా, తండ్రి ఎం.డి.సలాం, (6) షేక్ అమీజున్నీసా, తండ్రి ఎం.డి.సలాం, (7) (లేటు) అబ్దుల్ గఫార్ గారి ద్వితీయ భార్య - అబ్దుల్ అమీరున్నీసా, (8) షేక్ నజీర్ గారి భార్య షేక్ జరీనా, (9) సాధిక్ గారి భార్య అబ్దుల్ నసీమా, (10) సయ్యద్ అల్లాబక్షు గారి భార్య సయ్యద్ రహిమతున్నీసా గార్ల నుండి క్రయం పొందుటకు విక్రయ అగ్రిమెంట్ ఖరారు చేసుకొని యున్నారు. సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని షేక్ ఫాతిమున్నీసా గారు వారి జీవితకాలంలో వారి సొంత సొమ్ముతో సయ్యద్ ఆదాం సాహెబ్ గారి కుమారుడైన సయ్యద్ ఫాచావలిగారి వద్దనుండి క్రయము పొంది వారిపేర ది. 13-10-2008న విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 5143/2008రుగా రిజిష్టర్ చేయించుకొని ఉన్నారు. సదరు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థి గురించి ఎవరికైనను ఏ విధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు, తనఖాలు, హామీ, క్లెయిమ్, కోర్టు జప్తులు, జాయింట్ భాగలబ్ధి, తగాయిదాలు వగైరాలు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన ఏడు(7) రోజులలోపు షెడ్యూలు దాఖలా ఆస్తిపై తమకుగల ఎటువంటి అభ్యంతరములైననూ తగు ఆధారములతో లిఖిత పూర్వకంగా దిగువ అడ్రస్సుకు తెలియపరచవలసి ఉన్నది. అటుల గడువులోగా ఏ విధమైన ఆక్షేపణలు గాని, అభ్యంతరములుగాని క్రింది అడ్రస్సుకు రానియెడల, నా క్లయింటు సదరు ఆస్తిని నిర్వివాదమైన మరియు నిష్కేచి అయిన స్థిరాస్తిగా భావించి పైవార్ల నుండి క్రయమైన విక్రయ దస్తావేజును వ్రాయించుకొని రిజిస్ట్రీ పొందగలరని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు : ఎన్.టి.ఆర్.జిల్లా విజయవాడ, ముత్యాలంపాడు గ్రామ ఆర్.ఎస్.నెం. 17(పార్ట్), సబ్ డివిజన్ కాబడిన ఆర్.ఎస్.నెం.17/1, బ్లాకు నెం.91, ప్లాట్ నెం.2357, డోర్ నెం. 43-10-17ర్లు దాఖలా చ.గ. 60.00 గ్రౌండు, ఫస్ట్‌ఫ్లోర్లు గల ఆర్‌సిసి దాభా ఇంటి స్థలమునకు హద్దులు : తూర్పు: ప్లాట్ నెం. 2342, దక్షిణం: ప్లాట్ నెం. 2356, పడమర : మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : శ్రీనివాసరావు గారి ఆస్తి.

పి.వి.దుర్గా ప్రసాద్, ఎం.ఎఫ్.ఎం., ఎల్.ఎల్.బి., అడ్వకేట్, 32-42/1-3ఎ, కోకాకోలా గోడౌన్ స్ట్రీట్, మారుతీనగర్, విజయవాడ-4.
సెల్ : 9440647162, 9121851236.

గ్రామ పంచాయతీ కార్యాలయము - వేములపల్లి

కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్.జిల్లా

టెండర్ ప్రకటన తేది : 30-03-2024

యన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, వేములపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-01, మొత్తం ముగ్గురు వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, ది.01-04-2024న వ తేదీ మధ్యాహ్నం గం.12.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జతపరచగలరు. టెండర్ల కాలపరిమితి 01.04.2024 టు 31.03.2025 వరకు అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

వ.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	రక్షిత మంచినీటి సరఫరా,	ది.1-4-2024 నుండి ది.31-03-2025 వరకు	1000/-
2	వీధిదీపాల రిపేరు పనులు,		1000/-
3	పారిశుద్ధ్యం నిర్వహణ		1000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీమతి ఉయ్యూరి అనసూయమ్మ, సర్పంచ్, వేములపల్లి
శ్రీమతి సి.హెచ్ వనిత, కార్యదర్శి, వేములపల్లి

గ్రామ పంచాయతీ కార్యాలయము - కొత్తపేట

కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్.జిల్లా

టెండర్ ప్రకటన తేది : 30-03-2024

యన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-01, మొత్తం ముగ్గురు వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, ది.01-04-2024న వ తేదీ మధ్యాహ్నం గం.12.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జతపరచగలరు. టెండర్ల కాలపరిమితి 01.04.2024 టు 31.03.2025 వరకు అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

వ.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	రక్షిత మంచినీటి సరఫరా	ది.1-4-2024 నుండి ది.31-03-2025 వరకు	1000/-
2	వీధిదీపాల రిపేరు పనులు		1000/-
3	పారిశుద్ధ్యం నిర్వహణ		1000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీమతి ప్రతిపాటి లక్ష్మిసునీత, సర్పంచ్, కొత్తపేట
శ్రీమతి సి.హెచ్ వనిత, కార్యదర్శి, కొత్తపేట

గ్రామ పంచాయతీ కార్యాలయము - బత్తినపాడు

కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్.జిల్లా

టెండర్ ప్రకటన తేది : 30-03-2024

యన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, బత్తినపాడు గ్రామపంచాయతీ పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-01, మొత్తం ముగ్గురు వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, ది.01-04-2024న వ తేదీ మధ్యాహ్నం గం.12.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జతపరచగలరు. టెండర్ల కాలపరిమితి 01.04.2024 టు 31.03.2025 వరకు అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

ప.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	రక్షిత మంచినీటి సరఫరా,	ది.1-4-2024 నుండి ది.31-03-2025 వరకు	1000/-
2	వీధిదీపాల రిపేరు పనులు,		1000/-
3	పారిశుద్ధ్యం నిర్వహణ		1000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీ జంగా సంతోషరావు, సర్పంచ్, బత్తినపాడు
శ్రీమతి సి.హెచ్ వనిత, కార్యదర్శి, బత్తినపాడు

గ్రామ పంచాయతీ కార్యాలయము - గనిఆత్కూరు

కంచికచర్ల మండలం, యన్.టి.ఆర్.జిల్లా

టెండర్ ప్రకటన తేది : 30-03-2024

యన్.టి.ఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, గనిఆత్కూరు గ్రామపంచాయతీ పరిధిలో రేటు కాంట్రాక్టు పద్ధతిపై రక్షిత మంచినీటి సరఫరా-01, వీధి దీపాలు రిపేరు పనులకు-01, పారిశుద్ధ్యం పనులకు-02, మొత్తం నలుగురు వ్యక్తుల సేవలు వినియోగించుటకు ఆసక్తిగల వారి నుండి సీల్డ్ టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ, ది.01-04-2024న వ తేదీ మధ్యాహ్నం గం.12.00 గంటల వరకు స్వీకరించబడును. అదేరోజు మధ్యాహ్నం గం.3.00లకు సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్లు ధరావత్తు చెల్లించి తిరుగు రసీదు జతపరచగలరు. టెండర్ల కాలపరిమితి 01.04.2024 టు 31.03.2025 వరకు అనగా ఒక సంవత్సర కాలానికి మాత్రమే. మిగతా వివరాలు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకోనగలరు.

ప.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1	రక్షిత మంచినీటి సరఫరా-1	ది.1-4-2024 నుండి ది.31-03-2025 వరకు	1000/-
2	వీధిదీపాల రిపేరు పనులు-1		1000/-
3	పారిశుద్ధ్యం నిర్వహణ -2		2000/-

గమనిక : గతంలో పనిచేసిన వారికి అనుభవమును బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును.

శ్రీ షేక్ ఇబ్రహీం, సర్పంచ్, గనిఆత్కూరు
శ్రీమతి సి.హెచ్ వనిత, కార్యదర్శి, గనిఆత్కూరు